జనం కోసం జేపి
సురాజ్యయాత్ర

లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు

బీసీలు, దళితుల కోసం జేపి

మన సమస్యలు వినడానికి వస్తున్నారు
చెప్పడానికి రండి



"ఎవరి కడుపున పుట్టావు?
ఏ కుటుంబంలో పుట్టావు?"

వీటిని బట్టే మన సమాజంలో ఇంకా 90 శాతం మంది బతుకులు నిర్ణయమైపోతున్నాయి.
అందుకే తెలివి ఉన్నా, తెగువ ఉన్నా, వాటిని వెలికితీసే అవకాశాలు లేక,
మనదేశంలో బీసీలు, ఎస్సీలు ఇంకా అట్టడుగునే ఉన్నారు.

టాప్ 10 కాలేజీల్లో, టాప్ 10 కాంట్రాక్టర్లలో, తెలుగు సినిమా హీరోల్లో
ఎంత మంది బీసీలు, ఎస్సీలు ఉన్నారో,
వ్యవసాయ భూముల్లో, పైవేటు ఉద్యోగాల్లో బీసీలు, దళితుల వాటా ఎంతో చూస్తే చాలు,
కుల వివక్ష ఎంత తీవ్రంగా ఉందో చాలా తేలిగ్గా అర్థమైపోతుంది.

* వైద్యం కోసం అప్పుల పాలవుతున్నవారిలో బీసీలు, ఎస్సీల సంఖ్యే ఎక్కువ కాదా?
* కేసుల్లో ఇరుక్కుని జైలుపాలవుతున్నవారిలో, చివరికి ఉరిశిక్ష పడ్డవారిలో కూడా ఎక్కువ బడుగు బలహీనవర్గాల వారే కాదా?
* ఆత్మహత్యలకు పాల్పడుతున్న కౌలురైతుల్లోనూ అత్యధికులు వారే కాదా?

విద్య, వైద్యం, పోలీసు, న్యాయం, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయం..
ఇలా కీలక వ్యవస్థలు నాశనమవుతున్నకొద్దీ ఎక్కువగా నష్టపోయేది బీసీలు, దళితులే.

ఈ వివక్ష, పేదరికం అనే విషవలయాన్ని ఛేదించి, ఎదిగే అవకాశాలను అందుకోవటానికి అవసరమైన మాస్టర్ కీ, చదువు. కానీ పాలకులు అది తప్ప అన్ని హామీలు ఇస్తుంటారు.

బీసీలు, దళితులు ఎక్కువగా చేరే ప్రభుత్వ పాఠశాలల్ని నాశనం చేయటం వల్లే,
వాళ్లు ఎదిగే అవకాశాలు అంతంతమాత్రంగా తయారయ్యాయి.

ఓట్లే గనకు లేకపోతే, బీసీలు, దళితులకు ఈ మాత్రం అవకాశాల్ని కూడా ఇచ్చేవారు కాదు.
కొద్దిమంది తమకు నచ్చిన బీసీ, దళిత నాయకులకు పదవులిచ్చి ఓట్లు దండుకునే రాజకీయం
ఇంకా కొనసాగుతుండటం వల్లే, కోట్లాది బీసీలు, దళితులు అవకాశాలు లేక మగ్గిపోతున్నారు.

అందుకే...

బీసీ, ఎస్సీలకు మాస్టర్ కీ అయిన విద్య అందాలంటే ఏం చేయాలి?
బీసీలు, దళితులు పేదరికం నుంచి బైటపడి ఆర్థికంగా ఎదగాలంటే ఏం చేయాలి?
బీసీలు, దళితులు రాజకీయంగా సత్తాగల నాయకులుగా ఎదగాలంటే ఏం చేయాలి?
ఈ అంశాలను పార్టీలకతీతంగా చర్చిద్దాం..రండి!

లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్..

పార్టీలకతీతంగా మన సమస్యలు తెలుసుకోవడానికి,
మనతో చర్చించడానికి, అందరికీ ఆమోదయోగ్యమైన,
వెంటనే అమలు చేయగల పరిష్కారాలు సాధించడానికి,
మనతో కలిసి మార్పు కోసం పోరాడటానికి మన దగ్గరకు వస్తున్నారు.

జనం కోసం జెపి చేస్తున్న ఈ సురాజ్య యాత్రలో పాల్గొందాం.
మంచి మార్పుకి పునాది వేద్దాం.

లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు

జెపి తో కనెక్ట్ అవండి

మన సమస్యల పరిష్కారం కోసం పార్టీలకి అతీతంగా, చర్చలు కార్యక్రమాల్లో మున్ముందూ భాగమవుదాం... మార్పుని సాధించుకుందాం....

లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సామన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో వైద్యవృత్తిని వదిలి IAS కు వచ్చారు. 16 ఏళ్ళు IAS అధికారిగా నభూతో అన్నట్లు తెలుగునాట పలు జిల్లాలలో సేవలు అందించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో 8,000 మంది నిర్వాసితులకు శిక్షణనిప్పించి ఉద్యోగాలు అందించటం నుంచి ప్రకాశం జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు పైగా, ఎకరాకు కేవలం రూ.2,000తో సాగునీరు అందించటం వంటి వాటి దాకా, అసమాన విజయాలను సాధించి చూపారు. ఎంత నిజాయితీ, సామర్థ్యం ఉన్నా, వ్యవస్థ సక్రమంగా లేనందున 20 శాతం ఫలితాలను మాత్రమే సాధించగలుగుతున్నానని భావించి, 80 శాతం ఫలితాలను సాధించే వ్యవస్థ నిర్మాణం కోసం ఐఏఎస్ కు రాజీనామా చేసి రాజకీయ, పాలనా సంస్కరణల కోసం లోక్ సత్తా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలం కూడా తీసుకోని ప్రజల కలెక్టర్ జేపీ. పెన్షన్ గురించి కూడా ఆలోచించకుండా పదవికి రాజీనామా చేశారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్ సత్తా ఉద్యమం ద్వారా దాదాపు 16 పెద్ద సంస్కరణలను సాధించారు. విద్యను, ఆరోగ్యాన్ని రాజకీయానికి కేంద్రబిందువు చేయడానికి పునాది వేశారు.
ఇప్పటి దాకా రెండు లక్షల మంది యువతీ యువకులకు ప్రజాస్వామ్య సంస్కరణలపై ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(F.D.R), లోక్ సత్తా ద్వారా శిక్షణనిచ్చారు. పెట్రోల్ బంకుల్లో కల్తీలను అరికట్టడం దగ్గర్నుంచి ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామాకాల వరకూ, గత 20 ఏళ్లుగా ఉద్యమకారునిగా, పార్టీపరంగా, పార్టీలకతీతంగా జేపీ చేసిన కృషి వల్ల ఈ దేశానికి కొన్ని లక్షల కోట్ల లాభం చేకూరింది. 2జీ స్కామ్ లో లైసెన్సులు రద్దు చేయించి, వేలం పద్ధతి తేవడం వలనే కనీసం రూ.4 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. రైతులు, యువత, మహిళలు, బీసీలు, దళితులు అపారంగా లాభపడ్డారు. లోక్ సత్తా కృషి, సాధించిన విజయాల గురించి సంస్థ ప్రచురణల్లో, ఈ వెబ్ సైట్లలో చదవచ్చు.
www.fdrindia.org, www.youthforbetterindia.com

మన సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించటం కోసం, మనదేశాన్ని గొప్ప దేశంగా నిలపడం కోసం, అవినీతి, పేదరికం, వివక్ష లేని సమాజం కోసం, 'యూత్ ఫర్ బెటర్ ఇండియా' కార్యక్రమాల్లో తప్పక పాల్గొనండి. వివరాలకు..

www.facebook.com/jploksatta www.twitter.com/jp-loksatta

మనం కాకపోతే ఇంకెవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?

407, Tulips Apartment, Opp Erramanzil, Hyderabad